క్లుప్తంగా

దేవీ నవరాత్రోత్సవాలకు ఆలయం ముస్తాబు



వేములవాడ : దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం ముస్తాబైంది. ఆలయ అధికారులు రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. విద్యుద్దీపాల మధ్య ఆలయం దేదీప్యమానంగా వెలుగొందుతోంది.

చర్యలు తీసుకోవాలి

సిరిసిల్లటౌన్: అపెరల్ పార్కులోని ఓ కంపెనీలో మహిళలను వేధింపులకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. మంగళవారం సిరిసిల్లలోని కార్మిక భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎఫ్ఐఆర్ అయినా వారిపై చర్యలు తీసుకోకవపోడంతో బాధితులకు న్యాయం జరుగలేదన్నారు. యాజమాన్యం వేధింపులకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు అజ్జ వేణు, బింగి కావ్య, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థికి ఉచిత వైద్యం

- ఔదార్యం చాటుకున్న
- డాక్టర్ సత్యనారాయణ



ఇటీవల ఆస్పత్రిలో రోహిత్‌ను పరామర్శిస్తున్న అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

ఎల్లారెడ్డిపేట: ఇటీవల పాముకాటుకు గురైన గిరిజన విద్యార్థికి ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ వైద్యుడు సత్యనారాయణస్వామి ఉచిత వైద్యం అందించి ఔదార్యం చాటుకున్నారు. కార్పొరేట్ స్థాయిలో వెంటిలేటర్‌పై వైద్యం అందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న విద్యార్థికి ప్రాణాలు పోసి ఒక్క రూపాయి కూడా బిల్లు తీసుకోకుండా ఇంటికి చేర్చారు. ముస్తాబాద్ మండలం సేవాలాల్‌తండాలోని పేద గిరిజన కుటుంబానికి చెందిన రమావత్ రోహిత్ ఇల్లంతకుంటలోని గాలిపెల్లి వసతిగృహంలో ఉంటూ చదువుకుంటున్నాడు. వసతిగృహంలో పాము కరవడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోహిత్‌ను ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్‌కు తరలించారు. ఆస్పత్రిలో విద్యార్థి చికిత్స పొందుతుండగా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దాదాపు 10 రోజులపాటు ఆస్పత్రిలో చికిత్స పొందిన విద్యార్థిని సోమవారం రాత్రి డిశ్చార్జ్ చేశారు. ఈక్రమంలో విద్యార్థి చికిత్సకు బిల్లు తీసుకోకపోవడంతోపాటు ఇంటి వద్దకు చేర్చేందుకు ఆస్పత్రికి చెందిన అంబులెన్స్‌ను సైతం ఉచితంగా ఏర్పాటు చేసి డాక్టర్ తన మంచి మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణస్వామికి విద్యార్థి తల్లి దండ్రులతోపాటు మండలానికి చెందిన రాజకీయ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు

ముస్తాబాద్: మండలకేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో మంగళవారం దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. ప్రభుత్వం 50శాతం రాయితీపై బస్‌పాస్‌లు ఇస్తుండగా, మిగతా చార్జీలను కాంగ్రెస్‌పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి అందించారని ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు తెలిపారు. డిపో మేనేజర్ ప్రకాశ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, దివ్యాంగుల సంస్థ అధ్యక్షుడు లింగారెడ్డి, కార్యదర్శి రాములు, ఉన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని, క్రమశిక్షణతో కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి వై.శ్రీనివాస్ కోరారు. ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు హాజరై మాట్లాడారు. ప్రతీ విద్యార్థి తనకిష్టమైన రంగాన్ని ఎంచుకొని ఉన్నతంగా స్థిరపడేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ వనజకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతు మహాసభలకు తరలిరావాలి

సిరిసిల్లకల్చరల్: భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఈ నెల 5న కామారెడ్డిలో తలపెట్టిన మహా సభకు రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సంఘ్ జిల్లా అధ్యక్షుడు పులి లక్ష్మీపతి కోరారు. మంగళవారం సంబంధిత పోస్టర్‌ను జిల్లా కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. సంఘ్ కార్యదర్శి బియ్యంకార్ శ్రీనివాస్, చీకోట అనిల్‌కుమార్, రాములుగౌడ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా ఆడుతారు



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ. మన రాష్ట్రంలోనే ప్రకృతి పూలను గౌరమ్మగా కొలిచే ఆనవాయితీ ఉంది. రోజు పూలతో బతుకమ్మ పేర్చడం, సాయంత్రం ఆటపాటలతో తేలిపోవడం చాలా సరదాగా ఉంటోంది. బతుకమ్మ మహిళలందరికీ ఇష్టమైన పండుగ. మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడటం విశేషం. – చీకోటి జ్యోతి, సిరిసిల్ల

ఒకేచోట చేరి



బతుకమ్మ ఆడబిడ్డలకు ఇష్టమైన పండుగ. ఆడపడుచులు పుట్టింట్లో చీరె..సారె పొంది సంతోషంగా ఉత్సవం జరుపుకుంటారు. పసుపు, కుంకుమలు చల్లగా కాపాడాలని గౌరమ్మను వేడుకుంటాం. తొమ్మిది రోజుల పాటు ఊరూ..వాడ ఒకేచోట చేరి సంతోషం బతుకమ్మ ఆడతారు. – ఎదురుగట్ల మమత, సిరిసిల్ల

రెండుచోట్ల పాల్గొంటా



బతుకమ్మ పండుగంటే పూల పండుగ. ఎందుగ సంబరాన్ని అత్తగారింటి వద్ద తొమ్మిది రోజులకు స ద్దుల బతుకమ్మ పండుగ జరగగా.. పుట్టిల్లు కథలాపూర్ మండలం చింతకుంటలో దసరా తర్వాత రెండ్రోజులకు సద్దుల బతుకమ్మ జరుపుకుంటాం. రెండు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగ పాల్గొంటా. – గద్దం సాగరిక, బండపల్లి , చందుర్తి



సిరిసిల ఎడ్యుకేషన్: పెద్దూర్ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



సిరిసిల్ల కల్చరల్: కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

జిల్లావ్యాప్తంగా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆడిపాడారు. ఉపాధ్యాయులు పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం సమీప కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వేములవాడ : బతుకమ్మలతో విద్యార్థినులు, అధ్యాపకులు



చందుర్తి: నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మలు పేర్చుతున్న విద్యార్థినులు



వీర్నపల్లిలో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు



బోయినపల్లి: విలాసాగర్ హైస్కూల్‌లో..



వేములవాడ రూరల్: చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో..



ముస్తాబాద్: జెడ్పీ పాఠశాలలో..



తంగళ్లపల్లి: సరస్వతి స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పోచమ్మగుడి ప్రాంతంలో రోడ్డు గుంతలమయం కావడంతోపాటు నల్లా లీకేజీతో నీరు వృథాగా పోతోంది. దీంతో రోడ్డుపై నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయి. వెంటనే అధికారులు లీకేజీ జరగకుండా మరమ్మతులు చేపట్టి రోడ్డుపై గుంతలు పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి 8074541033

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

కేకేను విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదు

సిరిసిల్ల అర్బన్: కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులకు లేదని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేల్పుల ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కేకే మహేందర్‌రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గానికి ఏం చేస్తారని అడుగుతున్నారని, కేటీఆర్ ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పాలన్నారు. ఫిషరీష్ జిల్లా ప్రధానకార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, మిడిదొడ్డి భాను, నవీన్ నాయక్, గజభీంకార్ రాంప్రసాద్, చిలుక శ్రీనివాస్, తిరుపతి, రవి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: అభివృద్ధి, అవినీతిని నిరూపించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని పార్టీ నాయకుడు మునిగెల రాజు అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నామని బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, గుగ్గిళ్ల శ్రీకాంత్, మోర లక్ష్మీరాజం, ఎగుర్ల ప్రశాంత్, ఎండీ.హమీద్, చెన్నమనేని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల అర్బన్: మాట్లాడుతున్న నాయకులు

4న హుండీల లెక్కింపు

సిరిసిల్లటౌన్: దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4న సిరిసిల్లలోని ఆలయాల్లో హుండీలు లెక్కిస్తున్నట్లు శ్రీశాల వెంకన్న ఆలయ ఈవో మారుతిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పోచమ్మ ఆలయం, 11.30 గంటలకు వెంకటేశ్వర వి ఆలయం, మధ్యాహ్నం 1గంటకు శ్రీ విశ్వనాథస్వామి ఆలయం, మధ్యాహ్నం 2.30 గంటలకు శివసాయిబాబా ఆలయాల్లో హుండీలు లెక్కించనున్నట్లు వెల్లడించారు.

టీపీసీసీ చీఫ్‌ను కలిసిన నాయకులు



తంగళ్లపల్లి: టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌ను మంగళవారం కాంగ్రెస్ మండల నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ టీపీసీసీ చీఫ్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రవీణ్ జే టోని పేరును పరిశీలించాలని విన్నవించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు పొన్నాల పరుశరాములు, ఆరెపల్లి బాలు, గుగ్గిళ్ల రాములు, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల భరత్ గౌడ్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

లాజిస్టిక్ సేవలు వినియోగించుకోవాలి

సిరిసిల్లటౌన్: ఆర్టీసీ లాజిస్టిక్ సేవలను సిరిసిల్ల డిపో పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కార్గో మేనేజర్ రామారావు అన్నారు. బతుకమ్మ, దసరా, దీపావళి సందర్భంగా లాజిస్టిక్ సేవలు మరింత విస్తృతం చేయడం జరిగిందన్నారు. పండుగల నేపథ్యంలో వినియోగదారుల సేవార్థం పార్శిళ్లను ప్రత్యేక బస్సుల్లో చేరవేస్తామని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో లాజిస్టిక్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు సిరిసిల్లలోని సేవా కేంద్రాలు 90634 03842, 94924 48189, 91542 98576, వేములవాడ 99511 99072, నిమ్మపల్లి 96767 00326, కొత్తపల్లి 95810 70111 నంబర్లలో సంప్రదించాలన్నారు.



మాట్లాడుతున్న రామారావు

సంక్షిప్త వార్తలు

● **కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం**

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా మహిళా కాంగ్రెస్ నేతలు, పార్టీలోని బీసీ విభాగం నాయకులు మాట్లాడుతూ, మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం ట్రోలింగ్ చేస్తున్న వీడియోలను తప్పుబట్టారు. బీసీ బిడ్డ, మహిళ మంత్రిగా కొండా సురేఖపై బీఆర్ఎస్ అమర్యాదగా ప్రవర్తించడం శోచనీయమన్నారు. కేటీఆర్‌ను రాజకీయంగా బొందపెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేశ్, కార్యదర్శి ఎల్లప్ప, సిరిసిల్ల ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, కోడం అరుణ, రోజా తదితరులు పాల్గొన్నారు.

● **సుతారి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

తంగళ్లపల్లి: సుతారి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు అన్నారు. మంగళవారం మండలంలోని బద్దెనపల్లిలో సుతారి సంఘాలు, భవన నిర్మాణ కార్మిక సంఘాలతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్మికశాఖలో థంబ్ సిస్టంను రద్దుచేసి ఆన్‌లైన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కార్మికులకు ఆన్‌లైన్ అయ్యే విధంగా చూడాలని, మానేరువాగు పక్కనే ఉన్నా ఇసుక లేక పనులు దొరక్క కార్మికులు పస్తులు ఉంటున్నారన్నారు. ఇసుకకు అనుమతులు ఇవ్వాలని తద్వారా నిర్మాణ రంగంలో పనులు దొరుకుతాయన్నారు. బద్దెనపల్లి సుతారి సంఘం అధ్యక్షుడు కరుణాకర్, నేరెళ్ల అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, నాయకులు బట్టు రాజు, బాలయ్య, రవి, వెంకటేశ్, కార్మికులు పాల్గొన్నారు.

● **సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి**

వేములవాడ: కేంద్రంలోని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. పట్టణంలోని భీమేశ్వర గార్డెన్స్‌లో మండల అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షులు, ఆఫీస్ బేరర్లతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వికాస్‌రావు, బీజేపీ సభ్యత్వ పార్లమెంట్ ఇన్‌చార్జి మీసాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

● **చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ పరిసరాల్లో జరిగిన రోడ్డుప్రమాదంలో గ్రామానికి చెందిన ఎల్లయ్య (56) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై పృథ్వీధర్ మంగళవారం తెలిపారు. గతనెల 30న వెంకట్రావుపల్లిలో ఎల్లయ్య రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలైన ఎల్లయ్యను సిరిసిల్లకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడి భార్య ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేశామన్నారు.

● **నీటి పారుదల శాఖ ఏఈఈగా రమేశ్**

ముస్తాబాద్: మండల నీటి పారుదలశాఖ ఏఈఈగా రమేశ్ బాధ్యతలు చేపట్టారు. ముస్తాబాద్ ఏఈఈ స్రవంతి హన్మకొండకు బదిలీపై వెళ్లారు. నల్గొండ జిల్లా నుంచి ఏఈఈ రమేశ్ బదిలీపై వచ్చారు. మరో ఏఈఈ సాయితేజ విధుల్లో చేరాల్సి ఉంది. ఈమేరకు బదిలీపై వచ్చిన ఏఈఈ రమేశ్ డీఈఈ రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

● **ఎయిడ్స్‌పై అవగాహన**

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ గంగయ్య ఎయిడ్స్ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డీఎస్ఆర్సీ కౌన్సిలర్ దయాకర్, జింక నాగరాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

● **పుస్తకాలు పంపిణీ**

చందుర్తి: మహనీయుల చరిత్రను నేటితరం మరవకుండా ఉండేందుకు బీజేపీ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన మహనీయుల చరిత్ర పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పోంచెట్టి రాకేశ్ తెలిపారు. భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయ్, చత్రపతి శివా జీ, అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను గ్రామాల్లోని యువకులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో 300 పుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు.

● **పెద్దమ్మ ఆలయంలో చోరీ**

ఎల్లారెడ్డిపేట: పోతిరెడ్డిపల్లి గ్రామ పెద్దమ్మ ఆలయంలో మంగళవారం వేకువజామున దొంగలు చోరీకి పాల్పడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. ఆలయంలో రోజూలాగే సోమవారం రాత్రి పూజలు ముగిసిన తర్వాత గుడికి తాళాలు వేశారు. దొంగలు ఆలయం ప్రధాన ద్వారం తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించి రూ.25వేల విలువైన అమ్మవారి బంగారు పుస్తెలు, మైక్‌సెట్ ఆంప్లిఫైర్‌లను ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కనకట్ల మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

● **అంగన్‌వాడీకేంద్రం ప్రారంభించిన మాజీ సర్పంచ్**

తంగళ్లపల్లి: అంకుషాపూర్‌లో ప్రభుత్వ నిధులతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించలేదు. ఐసీడీఎస్ అధికారులు, గ్రామ స్పెషల్ అధికారి, పంచాయతీ కార్యదర్శి, మండల స్పెషల్ అధికారితోపాటు ఎంపీడీవో అధికారి, జిల్లా అధికారులకు సమాచారం అందించి ప్రోటోకాల్ పాటిస్తూ ప్రారంభించాల్సి ఉంటుంది. రెండ్రోజులక్రితం మాజీ సర్పంచ్‌తో అంగన్‌వాడీ టీచర్ ప్రారంభించారు. దీనిపై ఐసీడీఎస్ తంగళ్లపల్లి సూపర్‌వైజర్ నిర్మలదేవిని ఫోన్‌లో వివరణ కోరగా తనకు సమాచారం లేదని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

సేవలకు గుర్తింపుగా డాక్టరేట్



మార్కండేయులును సన్మానిస్తున్న టెస్కో జీఎం అశోక్‌రావు, జౌళిశాఖ ఏడీ సాగర్

సిరిసిల్ల: సిరిసిల్ల కార్మిక క్షేత్రంలో 30 ఏళ్లుగా వేముల మార్కండేయులు చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ లభించిందని టెస్కో జనరల్ మేనేజర్ అశోక్‌రావు అన్నారు. సిరిసిల్ల చేనేత, జౌళిశాఖ ఆఫీస్‌లో మంగళవారం ఇటీవల డాక్టరేట్ సాధించిన మార్కండేయులును సన్మానించారు. సిరిసిల్ల కార్మిక క్షేత్రంలో నేతన్నల సంక్షేమానికి, వారికి చేయూతనిస్తూ.. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మార్కండేయులు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల చేనేత, జౌళిశాఖ ఏడీ మిట్టకోల సాగర్, టెక్స్‌టైల్ పార్క్ డీవో మొయిజ్, ప్రభుత్వ ఆర్డర్ల ఓఎస్డీ సామల శంకరయ్య, జౌళిశాఖ అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌ను ముంచెత్తిన బతుకమ్మ పూలు



సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో బతుకమ్మ పండగ సందడి నెలకొంది. బతుకమ్మను పేర్చడానికి కావాల్సిన పూలను చుట్టుపక్కల గ్రామాల రైతులు అమ్మకానికి తీసుకొచ్చారు. తంగేడు, గునుగు, బంతి, చిట్టిచామంతి, తామర, కలువ, పట్టుకుచ్చులు, గన్నేరు, చేమంతి, రుద్రాక్ష, పొన్న, పట్నం బంతులు తదితర పూల క్రయవిక్రయాలు జోరుగా సాగాయి. పాత కూరగాయల మార్కెట్‌తో పాటు మానేరు తీరాన రైతుబాజర్‌లో బతుకమ్మ పూల అమ్మకాలతో ఇరుమార్కెట్లు కిటకిటలాడాయి.

ఐటీఐతో ఉద్యోగావకాశాలు

ఎల్లారెడ్డిపేట: ఐటీఐ విద్యార్థులకు పరిశ్రమలలో మెండుగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని జిల్లా శిక్షణ ఉపాధి కల్పన కన్వీనర్ డి.కవిత అన్నారు. మండల కేంద్రంలోని సాధు వెంకట్‌రెడ్డి ఐటీఐ శిక్షణ కేంద్రంలో కోర్సు పూర్తి చేసిన 80 మంది విద్యార్థులకు మంగళవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

వివాహిత ఆత్మహత్య

కోనరావుపేట: భర్త, అత్తింటివారి వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాలు.. నిమ్మపెల్లికి చెందిన అల్లెపు జ్యోతి (23) అత్తింటి వేధింపులు భరించలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి కూతురు, కుమారుడు ఉన్నారు. కాగా మృతురాలు మూడు నెలల గర్భిణి కావడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

● **ప్రశాంతంగా జరుపుకోవాలి**

ముస్తాబాద్: దేవీ నవరాత్రుత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై గణేశ్ సూచించారు. ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఉత్సవ కమిటీలతో సమావేశం నిర్వహించారు. నిబంధనలకు పాటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రొబెషనరీ ఎస్సై రాహుల్‌రెడ్డి, సభ్యులు, పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

సిరిసిల్ల అర్బన్: జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్కూల్ బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తీసుకువస్తున్నారని, చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు మంగళవారం ఆర్టీఏకు వినతిపత్రం అందించారు. రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్, శ్రీనివాస్, కోడి రోహిత్, ఫయాజ్, వినయ్, నవీన్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఏఎంసీ చైర్మన్

సిరిసిల్లటౌన్: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మంగళవారం హైదరాబాద్‌లో సిరిసిల్ల ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, ఏఎంసీ వైస్‌చైర్మన్ నేరెళ్ల నర్సింగం, డైరెక్టర్లు తదితరులున్నారు.

కాన్వాయ్‌పై దాడి సిగ్గు చేటు

సిరిసిల్ల అర్బన్: ఎమ్మెల్యే కేటీఆర్ హైడ్రా బాధితులను పరామర్శించేందుకు వెళ్లగా కొంతమంది కాంగ్రెస్ గుండాలు కేటీఆర్ కాన్వాయ్‌పై దాడి చేయడం సిగ్గు చేటని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. దాడి చేసినవారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి



అవగాహన కల్పిస్తున్న దివ్యశ్రీ

వేములవాడరూరల్: వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పరిశుభ్రతపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని హన్మాజీపేట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీ అన్నారు. వేములవాడ పీహెచ్‌సీలో రూరల్ మండల ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలుతున్నాయని, వారిని గుర్తించి వెంటనే వైద్య సేవలందించాలన్నారు. సూపర్‌వైజర్లు ఝాన్సీ, గంగమరాజు, రాజయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి



ముస్తాబాద్: మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిగ్రీ కళాశాల సాధన కమిటీ కన్వీనర్ చింతోజు బాలయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలకేంద్రంలో కళాశాల సాధన కమిటీ సభ్యులు మంగళవారం మాట్లాడారు. వందలాది మంది పేద విద్యార్థులు దూర ప్రాంతాల్లో చదవుకోలేక ఇబ్బంది పడుతున్నారు. కార్యక్రమంలో బాలెల్లం, గుండురావు, మల్లయ్య, ఉన్నారు.